క్లుప్తంగా

వైభవంగా ఉరుసు



గంధం ఊరేగిస్తున్న దృశ్యం

ఉరవకొండ: స్థానిక హజరత్ సయ్యద్‌షా జమాలుద్దీన్ ఖాద్రీ గంధం, ఉరుసు ఉత్సవాలు గురువారం నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి జమాలుద్దీన్ ఖాద్రీ దర్గా నుంచి గంధాన్ని పట్టణ వీధుల్లో ఊరేగించారు. తిరిగి గంధాన్ని స్వామి వారి సన్నిధికి చేర్చారు. ఉరుసు ఉత్సవాల్లో భాగంగా సయ్యద్ అజ్మతుల్లా హుసేనీ, సయ్యద్ తఖీబాబా, సయ్యద్ తాసీర్‌బాబా ఆధ్వర్యంలో స్వామి సమాధి వద్ద ప్రార్థనలు, దువా చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జియారత్‌తో ఉత్సవాలు ముగిస్తాయి.

సర్మాస్ హుసేనీ స్వామి దర్గాలో ఫాతెహాలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారి సమాధి

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన దర్గాహొన్నూరు సర్మాస్ హుసేనీ స్వామి దర్గాలో గురువారం భక్తులు ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. ఆంధ్ర,కర్ణాటక ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి సమాధికి గంధం పూసి , ప్రత్యేక ఫాతెహాలు, ప్రార్థనలు నిర్వహించారు. దర్గా ఆవరణలో కందూరీలు చేశారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో నిర్లక్ష్యమెందుకు?



ధర్నా చేస్తున్న పేద మహిళలు

కూడేరు: అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం , అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు మండిపడ్డారు. మండల పరిధిలోని కలగళ్ల, కడదరకుంట, కూడేరు, ముద్దలాపురం, చోళసముద్రంతో పాటు మరికొన్ని గ్రామాలకు చెందిన మహిళలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నాకు దిగారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల నేతలు సంజన్న పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



వాహనాన్ని సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

అనంతపురం సెంట్రల్: అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. గురువారం డి.హీరేహాళ్ మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేపట్టారు. ఐచర్ వాహనంలో కర్ణాటకకు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించారు. సుమారు 134 క్వింటాళ్లు ఉండటంతో వాహనాన్ని జప్తు చేసి డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబుకు స్వాధీనం చేశారు. కర్ణాటకకు చెందిన వాహన డ్రైవర్ షఫిక్ అహ్మద్, వాహన యజమాని జావేద్, వ్యాపారి దాదాపీర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సీఐ జమాల్ బాషా, ఏఈఈ రవీంద్రనాథ్, సీఎస్‌డీటీ సురేష్ బాబు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

రాయదుర్గంటౌన్: పట్టణ శివారు బీటీపీ రోడ్డు రైల్వే గేటు వద్ద ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. గురువారం సాయంత్రం పట్టణానికి చెందిన వడ్డే వెంటరమణ గుమ్మఘట్ట మండలం గోనబావికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి రాయదుర్గానికి వెళ్తుండగా పూలకుంట వద్ద ఎదురుగా ద్విచక్ర వాహనం ఢీకొనింది. ప్రమాదంలో వెంకటరణకు తీవ్ర గాయాలు కాగా, గోవిందప్ప స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ ఘటనపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

బొమ్మనహాళ్: హరేసముద్రానికి చెందిన విద్యార్థిని భారతి (15) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఎస్‌హెచ్‌ఓ కమల్‌బాషా తెలిపిన మేరకు.. గ్రామానికి చెందిన ఈశ్వర లక్ష్మీ దంపతులకు ఐదుగురు సంతానం. మూడో కుతురు భారతి స్థానిక కేజీబీవీలో 9వ తరగతి చదువుతోంది. ఈనెల 17న ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం బళ్లారి విమ్స్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. తల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ కమల్ బాషా తెలిపారు.



గుబనపల్లి వద్ద పాదయాత్ర దృశ్యం



ఫాదర్ ఫెర్రర్ చిత్రపటంతో మహిళా నాయకురాళ్లు



పాదయాత్రను అడ్డుకుంటున్న పోలీసులు



కళ్యాణదుర్గం పట్టణ సమీపంలో పాదయాత్ర



జాతీయ జెండాలు, సేవ్ ఆర్డీటీ జెండాలతో పాదయాత్రలో పాల్గొన్న ప్రజలు

జనసాగరం.. బ్రహ్మరథం

- ముగిసిన రంగయ్య ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర
- చివరి రోజు భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు
- పలువురు ప్రముఖుల సంఘీభావం



గుబనపల్లి వద్ద పాదయాత్రలో పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత, డిప్యూటీ మేయర్ కోగటం, పార్టీ నేతలు తిప్పేస్వామి, చామలూరు రాజగోపాల్, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కన్వీనర్ సాకే హరి తదితరులు

కళ్యాణదుర్గం రూరల్: ఆర్డీటీని పరిరక్షించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త, పార్టీ పీఏసీ సభ్యుడు తలారి రంగయ్య చేపట్టిన సేవ్ ఆర్డీటీ పాదయాత్ర గురువారం ముగిసింది. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ కోసం రంగయ్య చేపట్టిన పాదయాత్ర 16వ రోజు కళ్యాణదుర్గంలో ముగిసింది. ఉదయం గుబనపల్లి నుంచి ప్రారంభమైన యాత్ర.. మధ్యాహ్నం కళ్యాణదుర్గానికి చేరుకుంది. ఈ సందర్భంగా అడుగడుగునా ప్రజలు, ఆర్డీటీ లబ్ధిదారులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు జాతీయ జెండాలు, సేవ్ ఆర్డీటీ జెండాలను చేతబూని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పాదయాత్రకు మద్దతు పలికారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఆర్డీటీని కాపాడుకునేందుకు తమవంతుగా పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్నట్లు అన్ని వర్గాల ప్రజలు తెలిపారు.

సంఘీభావం..

పాదయాత్రకు సంఘీభావంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, పీఏసీ సభ్యుడు మహాలక్ష్మి శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, పార్లమెంట్ అబ్జర్వర్ నరేష్‌కుమార్‌రెడ్డి, మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సైపుల్లా బేగ్, జిల్లా ఉపాధ్యక్షుడు కోనాపురం గంగాధరప్ప, డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు బొమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులు యర్రంపల్లి కృష్ణమూర్తి, తలారి సత్తి, జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, జెడ్పీటీసీ బొమ్మయ్య, ఎంపీపీలు మారుతమ్మ ఆంజనేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, సోమనాథ్‌రెడ్డి, భీమేష్, నాగరాజు, వైస్ ఎంపీపీ కాంతమ్మ, మున్సిపాలిటీ పార్టీ కన్వీనర్ ఐ.సుధీర్, వివిధ మండలాల పార్టీ కన్వీనర్లు గొళ్ల సూర్య నారాయణ, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎస్ హనుమంతరాయుడు, కె.హనుమంతరాయుడు, కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, వెంకటప్ప, ముదిగల్లు సత్తి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నాగలక్ష్మి, కౌన్సిలర్లు తిరుమల వెంకటేశులు, లక్ష్మన్న, పరమేశ్వరప్ప, హరి, కోఆప్షన్ అప్జల్, మమత, వివిధ విభాగాల తాలూకా అధ్యక్షులు ఎస్.తిప్పేస్వామి, నాగలక్ష్మి, సునీత, డి.తిప్పేస్వామి, చరణ్, దొడగట్ట మురళి,దాదు, ఫయాజ్, కిరణ్, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరెడ్డి, రామాంజనేయులు, దాదా ఖలందర్, గోపాల్, నరసింహారెడ్డి, లోకేష్ రెడ్డి, కృష్ణారెడ్డి, దొణస్వామి, రామచంద్ర, వైఎస్ చిత్తయ్య, కామక్కపల్లి మల్లి, పరంధామరెడ్డి, నారాయణస్వామి, రామిరెడ్డి, రమేష్, నాగరాజు, పాండు, నారాయణ, మారెన్న, బిక్కిహరి, సురేష్‌తో పాటు వేలాదిగా పార్టీ శ్రేణులు తరలివచ్చారు.

ఆర్డీటీపై ఆంక్షలు ఎత్తేయాలని నిరసన



కణేకల్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

కణేకల్లు: ఆర్డీటీపై ప్రభుత్వం తక్షణమే ఆంక్షలను ఎత్తివేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వివిధ గ్రామాల ప్రజలు గురువారం ధర్నా చేశారు. కణేకల్లు సంజయ్‌నగర్, బిదరకుంతం , మాల్యం, మీన్లహళ్లి, రచ్చుమర్రి, తారాకాపురం, నాగేపల్లి, కళేకుర్తి, తుంబిగనూరు , గంగలాపురం, కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రజలు బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి, ఆ తర్వాత కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతపురం జిల్లా ప్రజలకు ఆరోగ్యంతోపాటు విద్యను అందిస్తూ మరో వైపు క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఆర్డీటీపై ప్రభుత్వాలు ఆంక్షలు పెట్టడం సరికాదన్నారు. ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యువల్ చేయకపోతే జిల్లా ప్రజలు తీవ్రంగా నష్టపోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.



జయపురంలో ఫెర్రర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మహిళలు

ఆర్డీటీని పరిరక్షించాలని ర్యాలీ

కూడేరు: ఆర్డీటీతోనే తమ బతుకులు మారాయని జయపురం గ్రామస్తులు అన్నారు. గురువారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

సంక్షిప్త సమాచారం

రెండో విడత కౌన్సెలింగ్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోండి

ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 2025 విద్యా సంవత్సరం రెండో విడత కౌన్సెలింగ్ కోసం ఆన్‌లైన్ ద్వారా జూలై 15 లోపు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ మహబూబ్‌బీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్ (iti.apgov.in)లో జూలై 15లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. జూలై 16 లోపు ఉరవకొండ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. జూలై 21న గాంధీచౌక్ వద్ద ఉన్న కళాశాలలో కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 10.30 గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన వారు మాత్రమే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు. వివరాలకు సెల్: 9985146746, 9949361066 కు సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆదినారాయణ



ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా కళాశాలలోనే సీనియర్ అధ్యాపకులు ఆదినారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లడుతూ డిగ్రీ కళాశాలకు న్యాక్ 'ఏ' గ్రేడు కేటాయించిందన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులతో పాటు కంప్యూటర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. లైబ్రరీతో పాటు అధునాతన ల్యాబ్‌లు, తరగతి గదులు ఉన్నాయన్నారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా వసతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. అడ్మిషన్ల కోసం కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి 4 గంటల వరకు సంప్రదించాలన్నారు.

మండల అభివృద్ధికి చర్యలు తీసుకోండి

కణేకల్లు: మండల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ విజయసింహారెడ్డిని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. గురువారం కణేకల్లు తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ విజయసింహారెడ్డిని వైఎస్సార్‌సీపీ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమన, మాజీ కన్వీనర్ చిక్కణ్ణ, జయరాం, మారెంపల్లి మహేష్‌లు అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు రెవెన్యూ దినోత్సవం

బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవం జరుగుతుందని తహసీల్దార్ మునివేలు తెలిపారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రెవెన్యూశాఖ అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. రెవెన్యూ రికార్డులు, అడంగల్, 1బీ ప్రభుత్వ, దేవదాయశాఖ, వక్ఫ్‌బోర్డు భూములు వివరాలు సంబంధిత విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

బస్సు పాసుల జారీలో నిర్లక్ష్యంపై నిరసన



ఉరవకొండ ఆర్టీసీ డిపో వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

ఉరవకొండ: విడపనకల్లు మండలంలోని హావళిగి విద్యార్థినులకు బస్సు పాసులు జారీ చేయడంలో నిర్లక్ష్యంపై డిపో ఎదుట గురువారం ఆందోళన చేశారు. హావళిగి గ్రామం నుంచి నిత్యం 60 మంది విద్యార్థులు విడపనకల్లు వద్ద ఉన్న మోడల్ స్కూల్‌కు వెళతారు. వైఎస్సార్‌సీపీ హయాంలో విద్యార్థినులకు ఫ్రీ పాసు జారీ చేశారు. పాసుల కోసం డిపో వద్దకు వెళ్తే డీఎం, ఎస్టీఐలు హావళిగి నుంచి విడపనకల్లు వరకు మాత్రమే పాస్‌లు మంజూరు చేస్తామని, విడపనకల్లు నుంచి మోడల్ స్కూల్ వెళ్లడానికి రూ.20 చార్జీ భరించాల్సిందేనని చెప్పడంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు నిరసన తెలియజేశారు. డిపో మేనేజర్ గంపన్నతో వాగ్వాదం చేశారు.

'అనంత'వాసుల ఆరాధ్య దైవం ఫెర్రర్



కుందుర్పిలో ఫెర్రర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాంఛో ఫెర్రర్



బెళుగుప్పలో ఫెర్రర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

కుందుర్పి: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫెర్రర్ విగ్రహానికి సంస్థ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ పూలమాల వేసి, నివాళులర్పించారు. విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటాన్ని గ్రామాల్లో ఊరేగించారు. అన్ని గ్రామాల పేదలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండంలంలోని ఉంతకల్లు ఎస్సీ కాలనీ ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 16వ వర్ధంతి గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ముక్కన్న ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళ్పరించారు. అనంతరం తహసీల్దార్ మునివేలుకు ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. కవిత, గంగాధర, మల్లెన్న, శేఖరమ్మ, మీనాక్షి, వన్నూరమ్మ, తిప్పమ్మ, మంజులా, కొల్లప్ప, బసప్ప, ఉలిగమ్మ, మల్లెమ్మ పాల్గొన్నారు.

బెళుగుప్ప: అనంత జిల్లా ఆరాధ్య దైవం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల సభ్యులు అన్నారు. గురువారం ఫాదర్ ఫెర్రర్ 16వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలోని ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల సభ్యులు, కాలనీ వాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్డీటీ సీఓ చెన్నరాయుడు, ఎఫ్ఏ వెంకటనాయుడు, సీడీటీ ముత్తు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి విన్సెంట్ ఫెర్రర్


వజ్రకరూరు: పేదల ఆశాజ్యోతి ఫెర్రర్ అని సర్పంచు మల్లెల జగదీష్ అన్నారు. గురువారం చాబాలలోని ఆర్డీటీ పాఠశాలలో ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సర్పంచు మల్లెల జగదీష్ మాట్లాడారు. ఎస్సీ,ఎస్టీవర్గాలతోపాటు అనేక మంది పేదలకు ఇళ్లు నిర్మించి ఆదుకున్నారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బుగ్గయ్య, సోమశేఖర్, గ్రామపెద్దలు నాగరాజు, నరసింహులు, పుల్లయ్య, ఓబుళేసు, లింగమూర్తి, లోకనాథ్, సాకే నరసింహులు, గంగన్న, ఎల్లప్ప, దావీదు, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.





ఉంతకల్లు ఎస్సీ కాలనీలో వేడుకలు, చాబాలలో ఫెర్రర్ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

కూలితేగానీ పట్టించుకోరా?



ఎండిపోయిన వేపచెట్టు

ఉరవకొండ రూరల్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం నుంచి కోర్టుకు వెళ్లే మార్గంలో వేప చెట్టు మోడువారి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం కోర్టుకు, అటువైపు ఉన్న కాలనీలకు పాదచారులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం ఈదురు గాలులతో కురిసే భారీ వర్షాలకు చెట్టు ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎండిన చెట్టు కూలితే గానీ పట్టించుకోరా? అని ప్రజలు అంటున్నారు.

కనుల పండువగా పల్లకీ ఉత్సవం

వజ్రకరూరు: మండల కేంద్రంలోని షిర్డీసాయి ఆలయంలో గురువారం సాయంత్రం పల్లకీ ఉత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తీర్థప్రసాదాల వినియోగం, మహా మంగళహారతి తదితర పూజలు చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పల్లకీ ఉత్సవం కనుల పండువగా నిర్వహించారు. రాత్రి శేజ్‌హారతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానికులతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు ఆలయానికి చేరుకొని స్వామిని దర్శించుకున్నారు.

యోగా సాధనతో మానసిక ప్రశాంతత





బెళుగుప్పలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి విశ్వనాథరెడ్డి, కూడేరులో యోగా సాధన చేస్తున్న అధికారులు

బెళుగుప్ప: యోగా సాధనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మండల ప్రత్యేకాధికారి విశ్వనాథరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో మండల తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ యోగా సాధనపై మండల ప్రత్యేకాధికారి పాల్గొన్నారు. ఈనెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. సర్పంచ్ సాలిబాయి, విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.నాగరాజు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

యోగా సాధనతో ఆరోగ్యం

కూడేరు: రోజూ యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని సర్పంచ్ రంగారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కమ్మూరు సచివాలయంలో యోగాంధ్రలో భాగంగా అధికారులు ప్రజలకు యోగాపై శిక్షణ ఇచ్చారు. సర్పంచ్ రంగారెడ్డి, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి మాట్లాడారు. ఏపీఓ పోలేరయ్య , సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

యోగా డేను విజయవంతం చేద్దాం

రాయదుర్గంటౌన్: 21న జరిగే అంతర్జాయతీ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసయాదవ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో యోగా డే నిర్వహణకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రత్యేక అధికారితో పాటు ఎంపీడీఓ కొండన్న, తహసీల్దార్ నాగరాజు, ఎంఈఓ నాగమణి హాజరయ్యారు.

సచివాలయాల వారీగా యోగా డే నిర్వహించాలి..:

ఈ నెల 21న సచివాలయాల వారీగా యోగా డే కార్యక్రమాన్ని నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ కమిషనర్ తన చాంబర్‌లో సచివాలయ అడ్మిన్లతో సమావేశం నిర్వహించారు. స్థానిక మోడల్ స్కూల్‌లో జరిగే అంతర్జాతీయ యోగా డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గుమ్మఘట్ట: మండల కేంద్రంలోని జెడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి జయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని తహసీల్దార్ రజాక్‌వలీ బేలోడులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు రాధాకుమారి, ఏపీఎం అనూఖ్, విద్యార్థులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే ఆర్థికాభివృద్ధి

కుందుర్పి: ఖరీఫ్ సీజన్లో రైతులు యాజమాన్య పద్ధతులు చేపట్టి, చిరుధాన్య పంటలు సాగు చేస్తే ఆర్థిక పురోగతి సాధించొచ్చని ఆర్డీటీ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ అన్నారు. గురువారం స్థానిక కుసుమగిరి రైతు సంఘం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నాలుగు వందల మంది రైతులకు సజ్జలు, కొర్రలు, అలసంద, రాగులు, ఉలవలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డీటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి



ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు

ఉరవకొండ: నియోజకవర్గ వ్యాప్తంగా ఉరవకొండకు కళాశాలలు, పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సర్వీసులు నడపాలని ఆర్టీసీ డీఎం గంపన్నకు వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు సాకే పురుషోత్తం కోరారు. గురువారం ఉరవకొండ ఆర్టీసీ డీఎంకు వైఎస్సార్ విద్యార్థి విభాగం నేతలు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా మంజునాథ్‌రెడ్డి, సాకే పురుషోత్తం మాట్లాడుతూ కూడేరు మండలం కొర్రకోడు, హంసపల్లి, పీఏబీఆర్ డ్యాం, విడపనకల్లు మండలం పాల్తూరు, హావళిగి గ్రామాలకు బస్సులు లేక అవస్థలు పడుతున్నారన్నారు. గ్రామాలకు ఆర్టీసీ సర్వీసులు లేక విద్యార్థులు ప్రైవేట్ వాహనాల్లో ఇళ్లకు రాత్రికి చేరుకోవాల్సి వస్తోందన్నారు. కనీసం మూడు పల్లెవెలుగు బస్సులు నడపాలన్నారు. హావళిగి నుంచి విడపనకల్లు మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులకు విడపనకల్లు వరకు బస్సు పాసులు అనుమతిస్తున్నారని, విడపనకల్లు నుంచి మోడల్ స్కూల్ వరకు బస్సు చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు ఇర్ఫాన్, హరికృష్ణ, బాబా ఫరీద్, ఇందర్ పాల్గొన్నారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విజయ భాస్కర్ రెడ్డి

కూడేరు: మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విజయభాస్కర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పామిడి మండల నుంచి బదిలీపై ఇక్కడికి రాగా, ఇక్కడ పని చేస్తున్న ఆర్ఐ నగేష్ బాబు బెలుగుప్ప మండలానికి బదిలీపై వెళ్లారు.

వ్యవసాయ మోటారు అపహరణ

కూడేరు: శివరాంపేటకు చెందిన రైతు నాగరాజు పొలంలో మోటార్‌ను గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి ఎత్తుకెళ్లారు. గురువారం ఉదయాన్నే రైతు పొలంలోకి వెళ్లగా మోటార్ కనిపించలేదు. మోటారు లేకపోవడంతో ఐదెకరాల్లో సాగు చేసిన పంట ఎండుతుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

